ఉత్తరాంధ్ర
నేటి దినపత్రిక
సూర్య
సోమవారం 4-12-2023 పేజీలు6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం





## విశాఖలో చంద్రబాబుకు ఘన స్వాగతం

అప్పన్న స్వామిని సతీసమేతంగా దర్శించుకున్న బాబు
స్వాగతం పలికిన ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు

## దర్జాగా ప్రభుత్వ భూమిలో వ్యాపారం



6లో

## దక్షిణ కోస్తాపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం





## ఆదర్శం ఆడారి వారి కలయిక పెద్దలకు సన్మానం

### సుమారు 1200 మంది కుటుంబ సభ్యుల హాజరు



**మునగపాక, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** కార్తీక మాసం వచ్చిందంటే కుటుంబాల వారీగా వనభోజనాలు చేసుకొని ఆత్మీయకలయకలు చేసుకోవడం ఆనవాయితీ. మునగపాక లో 2006వ సంవత్సరంనుండి ఆడారి వారి కుటుంబ సభ్యుల వనభోజన కార్యక్రమం నిర్విరామంగా నేటి వరకు జరుగుతూ వస్తుంది. ఆదివారం మునగపాకలో ఆడారి సోమన్న కుటుంబ సభ్యుల స్థలంలో సుమారు 275 కుటుంబాలకు చెందిన 1200 మంది పెద్దవాళ్లు ,కొడుకులు, కోడళ్ళు ,మన వళ్లు, మనవరాల్లు విచ్చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో వన భోజనాలు చేసి ముచ్చట్లు వల్లించుకున్నారు.వయస్సు రీత్య పెద్దవాళ్ళు అయినటువంటి జంటలను ముందుగా వేదిక మీదకు ఆహ్వానించి వారందరికీ కూడా దుస్సాలువాలతో సన్మానించి ఆ జంటలు ఒకరికొకరు పూలదండలు మార్చుకోవడం ద్వారా వారి కళ్ళల్లో ఆనందాన్ని చూడటమే కాకుండా పిల్లాపాపలు అందరూ వెళ్లి వారి దగ్గర నుంచి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా అంతకుముందే మహి ళలకు, పిల్లలకు ఆటలు ఆడించడం ద్వారా విజయం సాధించిన వారికి ఆ పెద్దలు చేతి మీదగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ రోజున వయసులు మర్చిపోయి హోదాల మరిచిపోయి ఆనందంగా గడిపి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియజేసుకుని ఒకరిని ఒకరు ఆలింగణం చేసుకొని పెద్దవాళ్లంతా పిల్లలని ఆశీర్వదిస్తూ సాగించిన ఈ కార్యక్రమం మునగపాక ఆడారి వారి కుటుం బ సభ్యుల అధ్యక్షులు ఆడారి దారుణకర్ణ ,కార్యదర్శి ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, కోశాధికారి ఆడారి లక్ష్మణరావు మరియు గ్రామంలో ఉన్నటువంటి తొమ్మిది ఆడారి వారి సంఘాల అధ్యక్షులు కలిసి నిర్వహించడం జరిగింది.

## జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ కు స్వాగతం చెప్పడానికి తరలిరావాలి



**మునగపాక, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్ర మన ప్రాంతానికి వస్తున్నందున భారీగా కార్యకర్తలు నాయకులు తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలకాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమరసెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహి ళ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కడియం అనురాధ, ఎలమంచిలి అసెంబ్లీ నియోజక వర్గ టిడిపి యువజన విభాగం అధ్యక్షుడు పెంటకోట విజయ్ లు కోరారు. మునగ పాక మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం మునగ పాక పిఏసి సమావేశ మందిరంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగిం ది. నారా లోకేష్ పాదయాత్ర జయప్రదం చేసేందుకు 26 పంచాయతీలలోని టిడిపి కార్యకర్తలు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ఏర్పాట్లు, జన సమీకరణ తదితర అంశాలపై సు దీర్ఘంగా మండలంలోని 26 పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులతో సమా వేశం ఏర్పాటు చేసి నాయకులు నాయకులు యొక్క అభిప్రాయాలు సూచన లు తీసుకోవడంతో పాటు పాదయాత్ర సమాచారాన్ని నాయకులకు కార్యకర్తలకు తెలి యజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు టెక్కలి పరశురాం, మొల్లేటి సత్యనారాయన, కొర్రపాటి వీర రాజశేఖర్, ఆడారి గోవింద్, బొడ్డేడ జూనియర్ ప్రసాద్, మల్ల రాజేష్ ఆడారి శ్రీకాంత్ దొక్కా నాగభూషణం ఉలింగల గోవింద్, ఆడారి జనార్ధన్, ఆడారి అబ్బాయి నాయుడు, శరగడం యోగి నాగేశ్వరరావు, ఉస్తేల్ నాయుడు, పాలిపిని అప్పారావు, మొల్లి వెంక నాయుడు, పొలమరశెట్టి మురళి, కాండ్రేగుల నూకప్పారావు ఇందల రమణ బాబు పొడుగు లక్ష్మణరావు కన్నారావు ఇల్లా రాజు ఆడారి అబ్బాయి నాయుడు పల్లా సన్యాసిరావు, దొడ్డి కృష్ణ పాల్గొన్నారు.

## గణపర్తి వాలంటీర్ సేవాగుణం

### కేజీహెచ్ కి వెళ్లి పెన్షన్ పంపిణీ



**మునగపాక, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** తన పరిధిలోని పెన్షన్ దారురా లు కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని తెలియడంతో తన సొంత ఖర్చులతో కేజీహెచ్ కు వెళ్లి పెన్షన్ ఇచ్చిన వాలంటీర్ సేవాగుణం ఆదర్శనీయమని పలువురు అభినంది స్తున్నారు. గణపర్తి గ్రామానికి చెంది న దాడి లక్ష్మి అనారోగ్య కారణంగా విశాఖకేజీహెచ్ లో చికిత్స పొందు తున్నారు. పెన్షన్ తీసుకోకపోతే పూర్తిగా నష్టపోయే అవకాశం ఉంది. అందుకు వాలంటీర్ వెలగా జగదీ తన సొంత ఖర్చులతో కేజీహెచ్ కి వెళ్లి దాడి లక్ష్మి చేత తంబు వేయించుకొని పెన్షన్ అందజేశారు. వాలంటీర్ జగదీసేవగుణాన్ని పలువురు అభినందించారు.

## నేడు సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆవేదన దీక్ష

**రావికమతం, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** సమగ్ర శిక్షాలో కాంట్రాక్ట్ ఔట్సోర్సిం గ్ ఉద్యోగులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించనున్న మని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగి తలారి శ్రీనివాసరావు తెలిపారు. గత 12 ఏళ్లుగా విద్య శాఖలో వివిధ విభాగాలలో పని చేస్తున్న సి ఆర్ పి లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు ఐ ఆర్ టి ఉపాధ్యాయులు పార్ట్ టైం బోధకులు. మెసెం జర్లు లకు పనికి తగ్గ వేతనం ఇవ్వలేదని ఉద్యోగ భద్రత కల్పించలేదని పిఎఫ్ , హెచ్ఆర్ఏ ఈపీఎఫ్ తదితర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న సౌకర్యాలు కల్పిం చాలని గత కొంతకాలంగా వివిధ రూపాలలో నిరసన తెలియజేస్తున్న విషయం తెలిసిందేనన్నారు అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 20 నుంచి నిరవధికంగా సమ్మెకు వెళుతున్నట్టు నోటీసు కూడా ఇప్పటికే అందజేశా మన్నారు. దీనిలో భాగంగా సోమవారం సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న సిబ్బంది సామూహిక సెలవులు పై అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ధర్నాకు వెళు తున్నామని తెలిపారు.

## సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కండి

### సర్పంచుల సంఘ ప్రతినిధి మోది నాయుడు



**రావికమతం, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** పంచాయితీ పాలన భ్రష్టు పట్టిం చిన ముఖ్యమంత్రి పై పోరుకు సిద్ధం కా వాలని సర్పంచ్ ల సంఘ ప్రతినిధి రావికమ తం పంచాయతీ ఉపసర్పంచ్ అయిన గెంజి మోదీ నాయుడు పిలుపు నిచ్చారు ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి పంచాయతీపాలన ను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పంచాయ తీలకు నేరుగా ఇచ్చే 14,15 ఆర్థిక సంఘం నిధులు పంచాయితీ సర్పంచుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ ఖజానాకు మళ్లించుకో వడం రాజ్యాంగ ధిక్కారమే అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ నిరంకుశ విధానాల వలన పంచాయ తీల పరిధిలో త్రాగునీరు పారిశుద్ధ పనులకు సైతం నిధులు లేక సతమతమ వుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గపు పరిపాలన కు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాలని నియోజకవర్గ స్థాయిలో ఆదివారం చోడవ రం లక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచ్ లు అందరూ ఏకగ్రీవంగా నిర్ణయించారని తెలిపారు. ఈనెల 10న శ్రీకాకుళంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షం లో ప్రభుత్వంపై సర్పంచుల శంఖారావానికి సంబంధించి విధివిధానాలు కార్యా చరణ ఖరారు కానున్నదని తెలిపారు బాబుతో సమావేశానికి సర్పంచ్ లు అంద రూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## షిరిడి సాయి ఆలయంలో ఘనంగా సుదర్శనహూమంలు

### పాల్గొన్న పలు ప్రాంతాలకు చెందిన భక్తులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హోమ ములు కార్యక్రమమును ఘనం గా నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హోమ ములు జరిపించు కున్నారు. ఈ మేరకు ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, తదితరపూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హోమ ములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్.వి. ఎల్.ఎన్.శర్మయాజి సంపూర్ణ సహాయ సహకా రాలతో అర్చకులు ఏ వి ఎస్ ఎస్ ఆచార్యులు ఆధ్వ ర్యంలో సుదర్శన హోమం లుకార్య క్రమమును నిర్వహిం చామని కమిటీ సభ్యులు తెలిపా రు.అదే విధముగా పార్వతీ పురమన్యంజిల్లా నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హోమము కార్యక్రమం లోఅధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

## తుఫాన్ ముంచుకొస్తున్నందున వరి కోతలు మానుకోవాలి

### - వ్యవసాయ అధికారిణి రూప



**రావికమతం, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ నం తుఫాన్ మారినందున వరి సాగు చేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాల ని మండల వ్యవసాయ అధికారిణి రూప కోరారు మండలంలో వివిధ వ్యవసా య క్షేత్రాలలో ఆమె ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా వరి సాగు చేస్తు న్న రైతులతో మాట్లాడుతూ అల్పపీడనం వాయుగుండం గాను ఆపై మిచేంగ్ తుఫాన్ గా మారిందని తెలిపారు. ఈ దృష్ట్యా రైతులు వరి పొలాల కోతలు తాత్కా లికంగా విరమించు కోవాలని కోరారు. కోసిన పంటను పొలాల్లో ఉంచరాదని చె ప్పారు ముందుగానే కోసిన వరి పనలను తక్షణం కుప్పలుగా పెట్టుకోవాలని అందుబాటులో నూర్పుడి యంత్రాలు ఉన్నవారు నూర్చుకోవాలని సూచించారు అ లాగే ఉద్యానవన పంటలు చెరకు కూడా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## గిరిజన ప్రాంతంలో 2024 రానున్న ఎన్నికలలో ఒక ఎంపీ, ఏడు ఎమ్మెల్యే కైవసం చేసుకుంటాం

**చింతపల్లి, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం కిటుముల పంచా యతి పల్లెకి పోదాం కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రతి పల్లెకు ప్రతి గడపకు ప్రభుత్వ ఫలాలు అందించే విధంగా కృషి చేస్తుంద న్నారు అబద్దాలు చెప్పే పరిస్థితి వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏదైనా పథకం అమలు చేస్తే కచ్చితంగా రెండు ప్రభు త్వాలు కలిసి చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం అణగారిన వర్గాలు ఆదివాసుల, గిరిజన ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గిరిజన ప్రాంతంలో 2024 రాను న్న ఎన్నికలలోఒక ఎంపీ, ఏడు ఎమ్మెల్యే స్థానాలను కైవసం చేసుకుంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆదివాసులుగా తోడుగా ఉంటామని మరిన్ని సంక్షేమ ఫలాలతో మా ప్రభుత్వ లక్ష్యమని ప్రతిపక్షాలకు దీటుగా ఎదుర్కొనే శక్తి మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులకు మాత్రమే ధైర్యం ఉందన్నారు గిరిజన ప్రాంతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీలకు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు,మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సునామిలో ప్రతిపక్షాలు తుడిచిపెట్టుకుపోవడం ఖాయమన్నారు ఆదివాసుల ప్రాంతంలో నివసిస్తున్న



అటువంటి ప్రతి పౌరుడు కూడా ఓటు తో ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిటుముల పంచాయతీ సూపర్ ఎంపీటీసీ వన ము పోతురాజు గారు, ఉప సర్పంచ్ సుర్ల అప్పారావు, పంచాయతీ కన్వీనర్ కొర్ర సన్యాసిరావు గృహ సారథులు వాలంటీర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గరుగుబిల్లిలో నగర సంకీర్తన కార్యక్రమం

### సాయి భక్తులు ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** మండల కేంద్రములో శ్రీ షిరిడి సాయి బాబా భక్తులు కార్తీక మాసం సందర్భంగా గ్రామంలోని ఆయా వీధుల్లో నగర సంకీర్తన కార్యక్రమమును నిర్వహిస్తున్నారు.ప్రతిరోజు వేకువజాము నుంచి గ్రామం లోని ఆయా వీధుల్లో భజన చేసుకుంటూ నగర సంకీర్తన కార్యక్రమమును నిర్వహిస్తున్నారు. ఈసంద ర్భముగా శ్రీషిరిడిసాయిబాబా ఆలయ ము నుంచి గ్రామంలోని ఆయావీధులలో సాయి భక్తులు భజన చేసుకుంటూ నగర సంకీర్తన కార్యక్రమంను కార్తీక మాసం ప్రారంభం నుండి పోలిపాడ్యమి వరకు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు నెల్లి శ్రీనివాసరావు తుమ్మ గుంట శంకరరావు, సతిపిడకల సతీష్, కోట్ల.రవితేజ, కలిశెట్టి తాతబాబు, భాష,అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

## ఉపాధి వేతనదారులకు 'ఆధార్' ఆధారి తహాజరు

### - పనులకు వెళ్ళనివారి హాజరు నమోదును అరికట్టేందుకు కేంద్రం నిర్ణయం - అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని నిర్ణయానికి వచ్చిన కేంద్రం

**గరుగుబిల్లి, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లకుండా హాజరు వేసుకుంటున్న వేతనదారుల ను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.ఈ నేపథ్యం లో ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి గానే ఉపాధి హామీ పథకం వేతన దారులకు "ఆధార్" ఆధారిత ముఖగుర్తింపు హాజ రు ప్రక్రియను ఇకపై ప్రవేశ పెట్టాలని కేంద్రం నిర్ణయించి నట్లు తాజాగా వెలువడిన ఉత్తర్వులు మేరకు తెలుస్తోంది. ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకుల వద్ద ఉండే మొబైల్ ఫోన్ లోని యాప్ ద్వారా వేతనదారుల హాజ రును ఈవిధానములోనే నమో దు చేయనున్నారు. అయితే ప్రస్తుతం నెట్వర్క్ లేని చోట ఈవిధానాన్ని తప్పనిసరి చేయ కుండా ఇప్పుడు అమల్లో ఉన్న విధానానికి అదనంగా ఈనెల నుంచి ఆయా రాష్ట్రా లలో ఈ ప్రక్రియను అమలు చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. పనులు కోరే వేతన దారుల వివరాలను క్షేత్ర సహా యకులు సేకరించి వారికి పని కేటాయించే ఒక్కరోజు ముందు వారికి ఎక్కడ ఎన్ని రోజులు పని కేటాయించాలన్న వివరా లను కేంద్ర గ్రామీణా భివృద్ధి శాఖ రూపొం దించిన ఎస్ఎం ఎంఎస్ యాప్ లో నమోదు చేయనున్నారు.ఈ మేరకు పనులు జరిగి నన్ని రోజులు ముందుగా నమోదు చేసిన వేతనదారులు రోజు ఎవరెవరు పనికి వస్తున్నారు. పనిజరిగే ప్రదేశంలోనే యాప్ లో వారి పేర్లు వద్ద హాజరైనట్టు టిక్కు చేస్తారు. అదే విధంగా వేతనదా రులు పని చేస్తున్నప్పుడు ఒక ఫోటో తీసి దానిని కూడా ఆయాప్ లో అప్లోడ్ చేయను న్నారు.అయితే ఆఫోటోలో పనిచేస్తు న్న వేతనదారులు ఎవరన్నది వారి ముఖాలు స్పష్టంగా కనిపిం చిన,కనిపించ కపోయినా వేత నదారుల సంఖ్య మాత్రం స్పష్టంగా తెలిసేలా ఫోటో లు అప్లోడ్ చేసేలా తగు జాగ్రత్తలు తీసు కుంటున్నారు. ఈనూతన విధానంలో



వేతన దారుల హాజరును ఫీల్డ్ అసి స్టెంట్ మొబైల్ యాప్ లో టిక్కు రూపంలో నమోదు చేసే బదు లు వేతన దారులకు సంబం ధించిన ముఖమును ఫోటో తీయనున్నారు. వేతన దారు లకు సంబంధించిన ఆధార్ కార్డు ఫోటోతో ఈఫోటో సరి పడేలా సాఫ్ట్ వేర్ ను ఆధునీక రించనున్నారు. ఇదిలా ఉండ గా ప్రస్తుతానికి రెండు విధానా ల్లోనూ నమోదుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయిం ట్ సెక్రెటరీ అమిత్ కటారియా ఇటీవల అన్ని రాష్ట్రాల గ్రామీ ణాభివృద్ధి శాఖ కమిషనర్ల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటి దాకా కూలీల హాజరు నమోదు ప్రక్రియకు అనుసరిం చే విధానానికి అదనముగా ఈనెల నుంచి యాప్ ద్వారా వేతనదారుల "ఆధార్" ఆధా రిత ముఖగుర్తింపు హాజరు నమోదు చేసేలా ఆధునీకరించి న ఎన్ఎంఎంఎస్ యాప్ ను అందుబాటులోకి తెస్తున్నారు. ఆధార్ ఆధారిత ముఖ గుర్తిం పు హాజరు నమోదుకే ప్రాధాన్య త ఇవ్వాలని రాష్ట్రాలకు కేంద్ర గ్రామీణా భివృద్ధి శాఖ సూచిం చినట్లు ఉపాధి హామీ పథకం అధికారులు పేర్కొంటున్నారు.

## ఆడుదాం ఆంధ్రతో ప్రతిభావంతులకు ఆకాశం

### - క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలి - ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రతిభా వం తులైన క్రీడాకారులు సద్విని యోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు రామారావు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ అన్నా రు. ఈమేరకు మండల కేంద్రంలో ఆదివారం స్థాని క విలేకరు లతో మాట్లా డుతూ ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్న ఆడదాం ఆంధ్ర క్రీడలు పోటీలు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నా రు.ప్రతిభావంతులైన క్రీడాకా రులను ఆడుదాం ఆంధ్ర ద్వారా దేశానికి పరిచయం చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రని పేర్కొన్నారు. 15సంవత్స రాలు పైబడిన యువతీ, యువకు లు సమీపంలోని గ్రామ సచివాల యాల్లో పేర్లు నమోదు చేసు కోవాలని ఎంపీపీ రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు కోరారు. విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లోనూ సత్తాచాటా లని కోరారు. గ్రామస్థాయి మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయిలో ఈక్రీడా పోటీలు జరుగుతాయన్నారు.అదేవి ధంగా క్రీడా పోటీలకు మైదా నాలు సిద్ధం చేయాలని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొ నేలా మరింత ప్రచారం చేయా లని ఎంపీడీవో జి పైడి తల్లి, ఎంఈఓ నగిరెడ్డి నాగభూ షణరావులకు సూచించారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం



**విజయనగరం టౌన్, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** విజయనగరం కనపాక యూత్ హాస్టల్ లో స్పందన దివ్యాంగ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వై.యస్.ఆర్.సిపి. జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు గారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర . తొలిగా స్థానిక యం.వి.ఎన్.బ్లడ్ బ్యాంకు వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి, దివ్యాంగులకు సేవలందిస్తున్న 15 స్వచ్ఛంద సేవ సంస్థలను గుర్తించి సత్కరించి వారిని ప్రోత్సహిస్తూ నైపుణ్యం కలిగిన 10 మంది దివ్యాంగులకు సాలువాలుతో సత్కరిం చి మొమెంటోలు అందించారు. అనంతరం 100 మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోస్థవం ను ఉద్దేశించి సభాముఖంగా దివ్యాంగులతో ముఖా ముఖి మాట్లాడా రు. సిరి సహస్ర మాట్లాడుతూ నిత్యం ప్రజలకు చిన్న శ్రీను గారు అందుబాటు లోనే ఉంటారు. అదే విధంగా మీ సిరి సహస్ర కూడా ఇక పై దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు వచ్చిన చిన్నశ్రీనుగారి స్వగృహం వద్ద ఉన్న చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. తరువాత కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగులందరికీ అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేసి తమ చేతులతో వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్పందన దివ్యాంగ సంస్థ అధ్యక్షులు కందివలస సురేష్, హ్యూమన్ రైట్స్ సంతోష్ చిన్న శ్రీను సోల్జర్స్ ఉప అధ్యక్షులు తోట వాసు, కార్యదర్శి జాకీర్ హుస్సైన్, రామకృష్ణ, శ్రీనివాస్, జగదీష్,శివ,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంటటేశ్వర స్వామి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపైన ఉండాలి

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం టౌన్, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరి పైన ఎల్లవేళలా ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శ్రీవారిని ప్రార్థించారు. ఈరోజు తిరు మల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనాన్ని చేసుకున్న అనంతరం వేదాశీర్వచ నాన్ని స్వీకరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు దంప తులు, సహాయ కమిషనర్ ప్రసాదరావు దంపతులు ఆయన వెంట శ్రీవారిని ద ర్శించుకున్నారు. దర్శనానంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మా ట్లాడుతూ కార్తీక మాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం ఆనం దంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ శ్రీవారి ఆశీస్సులతో సుఖసంతో షాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విధంగానే వెంకటేశ్వర స్వామిని ప్రార్థించానన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటాం

### జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 3, మేజర్న్యూస్:** విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటామని జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. వారు తమ దృష్టికి ఏ సమస్యను తెచ్చినా సానుకూలంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక మెకానిక్ టెంపుల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జడ్పీ చైర్పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. దానికి తగ్గట్టే జిల్లాలో కూడా వివిధ కార్యక్రమాల ద్వారా విభిన్న ప్రతిభావంతులకు మేలు చేస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ, పింఛన్ల మంజూరు చేయడంతో పాటు, విద్యార్థులకు లాప్టాప్ లు, కాలిపర్స్, చెవిటి మిషన్లు, ట్రై సైకిళ్లు, బ్యాటరీ బైకులు, మోటార్ బైక్లు తదితర ఉపకరణాలను అందజేస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతిలంతా విభిన్న ప్రతిభావంతుల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారని చెప్పారు. వికలాంగత్వం శరీరానికే గానీ, మనస్సుకు కాదని, వారు కూడా ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతిభ ఉన్నవారికి అంగవైకల్యం అడ్డు కాదని స్పష్టం చేశారు. కృషి చేస్తే విభిన్న ప్రతిభావంతులు కూడా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చుని, దీనికి పలు ఉదాహరణలను పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని కోరారు. విభిన్న ప్రతిభావంతులు,



వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జివిబి జగదీష్ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు లాప్టాప్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కె.ఆర్.డి ప్రసాదరావు, వయో వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు చదలవాడ ప్రసాద్, వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు కొండలరావు, మాజీ డిసియెమ్మెస్ అధ్యక్షులు కేవి సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి-అల్లూరి

## తెలంగాణలో కాంగ్రెస్ విజయకేతనం అనకాపల్లిలో సంబరాలు



**అనకాపల్లి, నవంబర్ 3, మేజర్ న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం పట్ల అనకాపల్లిలో ఆదివారం పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. తొలుత నాయుళ్ళవీధి నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రదర్శన నిర్వహించి నెహ్రూచౌక్ వద్ద భాణా సంచాకాల్చారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పని చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా అక్కడ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపా రన్నారు. రాహుల్ గాంధీ జోడో పాద యాత్రతో యువత నాయకత్వాన్ని బలపరిచే విధంగా పని చేసారన్నారు. యువకులు విద్యార్థులు, హక్కుల సంఘాలు రాహుల్ గాంధీ వెంట నడిచారని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం ఈ దేశానికి అవసరమని రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అంకుఠిత దీక్షతో పనిచేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. న్యాయవాది, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఐ.ఆర్. గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ ఎస్ , బిజెపి లతో పోరాడి విజయం సాధించారని అన్నారు.ఇటు ఎపి లోను,అటు కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా పార్టీ శ్రేణులు పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షుంద్రపు అప్పారావు, తనకాల అనంతరావు, రామసత్యం, అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, తుట్టా రమణ, కాళ్ళ సత్యనారాయణ, కట్టుమ్మరి స్నుకఅప్పారావు, గౌరీపట్నం గున్నబాబు, వి .రాంప్రసాద్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుద్ధ కిషోర్, అనకాపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు తేబ్బుడి సంతోష్, సియాద్రి వెంకటేష్,బుద్ధ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వన విహార కేంద్రంగా మాడుగుల



**జి మాడుగుల, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** వన విహార కేంద్రంగా మాడుగుల ప్రాంతం వెలసిల్లు తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవమైన మాడుగుల శ్రీ మోదకొండమ్మ వారి దేవాలయం పచ్చని కొండలు పొలాల నడుమ నిర్మింపబడి విరాజిల్లుతోంది. ఈ కార్తీకమాసంలో వనభోజనాలకు జిల్లా వాసులే కాకుండా దేశం నలుమూలల నుండి పర్యాటకులు వచ్చి ఇక్కడ సేద తీరుతున్నారు. నేడు ఆదివారం విశాఖ ప్రాంతానికి చెందిన మాజీ ఏపీ ఎంపీసీ చైర్మన్ ప్రస్తుత 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి బృందం సాగరం మాజీ సర్పంచ్ బుద్దాల రమణ ఆధ్వర్యంలో మాడుగుల శ్రీదేవి అమ్మవారిని గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారిని దర్శించుకుని వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ దుమ్మిడి అప్పారావు మంత్రి పైడిరాజు రామిరెడ్డి మిడ్డి అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శనానికి పాదయాత్ర గా బయలుదేరిన గోవింద దీక్షాపరులు



**అనకాపల్లి, నవంబర్ 3, మేజర్ న్యూస్:**అనకాపల్లి నుంచి శ్రీవారి దర్శనానికి బయలుదేరిన గోవింద దీక్షాపరుల పాదయాత్ర ఐదో రోజు ఆదివారం కత్తిపూడి జంక్షన్ కు చేరుకుంది. అక్కడ కిర్లంపూడి దాడి బాబి రామ్ యూత్ అధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తిరుమల పాదయాత్ర అనకాపల్లి నుంచి బయలుదేరిన ఎనిమిది మంది భక్త బృందం తో పాటు అన్నవరం నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరావు మాస్టారు వీరితో కలిశారు. ఈ తిరుమల పాదయాత్ర భక్తబృందం పత్తిపాడు చేరుకోవడం తో వారిని బాబి స్నేహ బృందం సాదరంగా ఆహ్వానించి గ్రామానికి చెందిన శ్రీ వేగుళ్ళమ్మ దేవాలయంలో వసతి సౌకర్యాలు కల్పించారు. ఈ భక్త బృందం ఆదివారం మధ్యాహ్నానికి జగ్గంపేట కు చేరుకుంది. ఇదే స్నేహ బృందం మరలా బిక్ష ఏర్పాట్లు చేసి తాంబూలాలు అందజేసి, ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా గోవిందలలో ఏడు సార్లు తిరుమల పాదయాత్ర చేసిన పిల్లి సూర్యనారాయణ,గోవిందలు వేగి కోటేశ్వరరావు, మల్ల త్రినాథ్ , దాడి నాయుడు, వై.వి. రమణాజీ మాట్లాడుతూ, అపూర్వమైన వీరి ఆదరణకు దైవ సేవ, సామాజిక సేవల కాకుండా ఈ యువకులు మమ్మలను కుటుంబ పెద్దలు లాగే భావించి ఇంతలా ఆదరించడం చూస్తుంటే వీరిని అభినందించడానికి మాటలు కూడా సరిపోవు అని తెలిపారు. అనంతరం దాడి బాబి మాట్లాడుతూ ఇది సేవా కార్యక్రమం లా భావించడం లేదని, బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. యాత్ర పూర్తయ్యే వరకు ఏ సహకారం కావాలన్నా తెలియపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బంధం శ్రీను, వేగి సూర్యనారాయణ, బుద్ధ సత్యనారాయణ కిర్లంపూడి రామ్ యూత్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం



**పాయకరావుపేట డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎమ్మెల్యే సీట్లు దక్కించుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు.ఏ.ఐ.సి.సి ఉపనేత రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర తెలంగాణలో విజయం సాధించడానికి ఎంతో ఉపయోగపడిందన్నారు.ఈ కార్యక్రమంలో మర్లపూడి నాగేశ్వరావు,బర్రె జగన్నాథం,టేకు సాయి పల్ల నాగేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో ఎం.అలమండ

**- డిప్యూటీ సీఎం బూడి సహకారంతోనే సాధ్యం**

**- మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శంకర్, సర్పంచ్ జగన్**





**దేవరాపల్లి, డిసెంబర్ 3,మేజర్‌న్యూస్ :** మా గ్రామ అభివృద్ధి డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు తోనే సాధ్యమైందని మండలంలోని ఎం.అలమండ గ్రామ మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శంకర్, సర్పంచ్ దాడి జగన్నాథరావు (జగన్), అన్నారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మా గ్రామ పంచాయతీలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు నేడు మంత్రి ముత్యాల నాయుడు సహకారంతోనే సాధ్యమైందని ఇందుకు నిదర్శనం మా గ్రామం నుంచి తారువ వెళ్లేందుకు తారు రోడ్డు, 50 ఏళ్ల నాటికల మా గ్రామం నుంచి మామిడిపల్లి వెళ్లేందుకు రోడ్డు మార్గం కు మోక్షం కల్పించిన నాయకుడు ముత్యాలనాయుడు అని, గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి నీళ్లు అందించాలన్న సంకల్పంతో ఇంటింటి కొళాయి నిర్మాణ పనులు రూ. ఒక కోటి 20 లక్షలతో పనులు యుద్ధప్రాతిపాతికన చేయించి ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించారన్నారు. అలాగే గ్రామంలో ఇప్పటివరకు మంత్రి బూడి సహకారంతోనే రూ.19 కోట్ల 61లక్షల 84 వేల రూపాయలతో మా గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని వారు అన్నారు. మంత్రి సహకారంతోనే నూతన రామ మందిరాన్ని నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. ఇలా మంత్రి బూడి సహకారంతో మా గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకున్నామని, మా గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించిన డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకు గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు అంతా అభినందనలు తెలుపుతున్నారని వారన్నారు.

## జిల్లా అధికారులు అదేశాలుతో దోసూరు కార్యదర్శికి డిప్యుటేషన్



**అచ్యుతాపురం డిసెంబర్ 3 మేజర్ న్యూస్..** అచ్చుతాపురం మండలంలో దోసూరు పంచాయతీ కార్యదర్శి చంద్రకళ ను డిప్యుటేషన్ పంపించారు .పంచాయతి రాజ్ శాఖ అధికారులు ఎట్టకేలకు స్పందిం చారు.దోసూరు సర్పంచ్ నర్మల సుజాత, రామకృష్ణ కు ఇవ్వవలసిన నెలసారి వేతనాన్ని కార్యదర్శిగా విదులు నిర్వహిస్తున్న చంద్రకళ దుర్వినియోగం చేశారని ఇదువరుకు స్పందనలో చేసిన పిర్యాదు పై డి పి ఓ వెంటనే విచారణ జరిపారు.కార్యదర్శి బ్యాంకు ఖాతా నుంచి తన సోదరుడు ఖాతాలోకి సుమారుగా 70 వేలు నగదు బదిలీ అయినట్లు డిపిఓ గుర్తించారు.జిల్లా పంచాయతీ అధికారులు అదేశాలు మేరకు కార్యదర్శి సోదరుడు ఖాతాలోకి పంపించిన 70 వేలు ను రికవరీ చేయమని అధికారులకు అప్పగించారు.కార్యదర్శని రాంబిల్లి మండలానికి డిప్యుటేషన్ పంపించారు.ఈ విషయం పై ఎమ్ పి డి ఓ విజయలక్ష్మి ను వివరణ కోరగా జిల్లా అధికారులు అదేశాలు మేరకు కార్యదర్శిని డిప్యుటేషన్ చేశామని అమె తెలిపారు.

## అనకాపల్లి 81వ డివిజన్ పోలింగ్ కేంద్రంలో ఒటర్ వెరిఫికేషన్ కార్యక్రమం

**అనకాపల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:**అనకాపల్లి జివిఎంసి 81 వ వార్డు లో బిఎల్ ఓ , బిఎల్ ఎ లతో చర్చించి , పోలింగ్ బూత్ లు వారిగా ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాదికార కన్వీనర్, డివిజన్ ఇంచార్జి మళ్ళ సురేంద్ర పరిశీలించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలని అలాగే డెత్ ఓట్స్ అన్ని డిలీట్ చేయాలని డబల్ ఇంగ్స్ అన్ని కూడా సరి చూసుకోవాలని బిఎల్వో ,బిఎల్ఎ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమారిశెట్టి శంకర్రావు, వేగి కృష్ణ , వేదుళ్ల సూర్యప్రభ, నీలగిరి శీను, నంద్యాల గణేష్, కర్రి నాయుడు, జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## తానం లో అలి వేలి మంగ పద్మావతి శ్రీనివాస కల్యాణం బ్రహ్మోత్సవాలు



**పరవాడ డిసెంబర్ 3 మేజర్ న్యూస్:**మండలంలో గల తానం గ్రామంలో పాజిటివ్ పీపుల్స్ యూత్ ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పురోహితులు తో నిర్వహించిన పూజా కార్యక్రమంలో సుమారు 250 మంది కుటుంబాలు భక్తులు పాల్గొన్నారు. 80 మందితో కోలాటాలు నిర్వహించారు. తానం గ్రామ పురవీధులలో గోవిందుడు గరుడ వాహనం గ్రామ పురవీ దులలో ఊరేగించగా గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.168 వ ఇంటింటా గోవిందుడు అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని కన్నుల విందుగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భక్తులకు పాలు ,పలహారాలు పాజిటివ్ పీపుల్స్ యూత్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి పైల జగన్నాధరావు ,గ్రామ సర్పంచ్ కనూరు దేవి వెంకట రమణ, ఎంపీటీసీ రొంగిలి సునీత మరియు గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గున్నారు.

## దొంగలకు పద్దెనిమిది నెలల జైలు శిక్ష

**జి మాడుగుల, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** మండలంలో వివిధ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసి పోలీసులకు పట్టుబడిన ముగ్గురిని పాడేరు కోర్టు 18 నెలల జైలు శిక్ష విధించింది. వీటికి సంబంధించి ఎస్సై శ్రీనివాస్ రావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ఏడాది లో స్థానిక పోలీస్ స్టేషన్ లో ద్విచక్ర వాహనాలు 15 దంగతనం చేసినట్టు గుర్తించి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సుబల గలరి,సుభాష్ గలారి,అబాలా బారిక్ లా పై కేసు నమోదు చేశామన్నారు. నిందితులు దొంగతనం చేసినట్టు కోర్టు లో రుజువు కావడంతో వారికి పాడేరు జి ఎఫ్ సీఐ ఎం మిజిస్ట్రెట్ శివ కిరణ్ పై విధంగా శిక్ష విధించి నట్టు ఎస్సై తెలిపారు.

## సిఎం సహాయ నిధి చెక్ అందజేసిన డిప్యూటీ సీఎం బూడి



**దేవరాపల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్ :** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఎంతోమంది నిరుపేదలకు సహాయ నిధి సహాయంతో అండగా నిలుస్తున్నారని డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు.సబ్బవరం మండలం తవ్వవాని పాలెం గ్రామానికి చెందిన లక్కవరపు ప్రసాద్ (49) డ్రైవర్ ఉద్యోగం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు ఒక కాలు కోల్పోయాడు.ఈ మేరకు మండలంలోని తారువ, ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయగా బాధితుడికి 5 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. సీఎం సహాయనిధి చెక్కును ఆదివారం మంత్రి సదరు వ్యక్తికి అందజేశారు. ప్రమాదం జరగడంతో ఎంతగానో వేదన గురయ్యామని, అర్థిక సహకారంతో జీవితంలో వెలుగులు నింపిన సీఎం జగన్ కు డిప్యూటీ సీఎంకు రుణపడి ఉంటామని ప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాబు స్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం



**అచ్యుతాపురం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక మండలం ఒంపోలు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మరింత లబ్ధి చేకూరుస్తాయని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారని, నిరుద్యోగులకు నెలకు నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తారని, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధిలో కల్పిస్తారని, దీపం పథకం కింద ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని తెలిపారు, రాబోవు ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకి మరి చంద్రబాబునాయుడుకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమరిశెట్టి శ్రీనివాసరావు నియోజకవర్గ తెలుగు యువత ఇన్చార్జ్ పెంటకోట విజయ్ మండల ఎక్స్ వైస్ ఎంపీపీ ఉల్లెంగల గోవింద్ కొర్రపాటి వీర రాజశేఖర్ మండల ఐ టి డి పి ఇన్చార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు మండల తెలుగు యువత అధ్యక్షుడు ఉల్లింగ్ల సంతోష్ యూనిట్ ఇన్చార్జులు బొడ్డేడ వెంకటరమణ పెతకం శెట్టి రాజు నాయుడు బూత్ ఇన్చార్జులు గొన్నాబత్తుల అచ్యుతరావు బొద్దపు రామనాయుడు రౌతు నాగప్పారావు చిన్ని రవి దాసరి మోహన్ వెంకట అప్పారావు రాయి ఈశ్వరరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.



**పాయకరావుపేట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని డెక్కన్, హెటరో పరిశ్రమల్లో స్థానికులకు అవకాశం కల్పించాలని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోస అప్పలరాజు డిమాండ్ చేశారు.స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక వనరులు ఉపయోగించుకుని ఏర్పాటు చేసిన పరిశ్రమలు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం చెందారని అన్నారు.పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వివరిస్తున్నారని ఆరోపించారు.మత్స్యకార గ్రామాల్లో సముద్ర తీరం వెంట ఏర్పాటు చేసిన పరిశ్రమ కారణంగా వ్యర్థాలు సముద్రంలోకి వెళ్ళటం వలన సముద్ర జలాలు కలుషితమై మంచి సంపద నాశనం అవుతుందని తెలిపారు. పరిశ్రమల వల్ల ఉపాధి కలగకపోగా ఉన్న ఉపాధి పోతుందని,దీని కారణంగా మత్స్యకారులు వలసలు వెళ్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని స్థానిక నిరుద్యోగులకు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మోస అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోవిరి వెంకటేష్,శివ,కోదండ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వచ్చిన చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన నాగజగదీష్



**అనకాపల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** సింహాచలం లోని శ్రీ వరాహ నరసింహ స్వామి దర్శనానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ను ఆదివారం ఆ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత విశాఖ విమానాశ్రయంలో చంద్రబాబు కు నాగజగదీష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు కాన్వాయ్ తో సింహాచలం నాగజగదీష్ చేరుకోవడం జరిగింది. తదనంతరం చంద్రబాబు శ్రీ వరహ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకుని తిరిగి విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడ చంద్రబాబు కు నాగజగదీష్ ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు చంద్రబాబు తనను అప్యాయంగా పలకరించి ఆనందం వ్యక్తం చేసినట్లు నాగజగదీష్ తెలియజేసారు.

## ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాలల్లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**అచ్యుతాపురం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:**.3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని అచ్యుతాపురం మండల వికలాంగుల సంక్షేమ సంఘం లో జాతీయ అవార్డు గ్రహీత పిఎస్టి పట్నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైంది ఈ సమావేశం కు నన్నయ యూనివర్సిటీ ఎక్స్ వైస్ ఛాన్సర్ ముత్యాల నాయుడు భైరవ ఫౌండేషన్ బషీర్ రాము పవన్ సాయి చారిటబుల్ టెస్ట్ తరపున హుమేర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో నన్నయ యూనివర్సిటీ ఎక్స్ వైశాల్ గారు ముత్యాల నాయుడు మాట్లాడుతూ వికలాంగులు ప్రతి రంగంలోనూ కొంతమంది మాత్రమే ముందంజగా ఉన్నారు మిగిలిన వారిలో ఆత్మధైర్యం విశ్వాసం నమ్మకం వారిపై వారికి లేకపోవడం వల్ల ఇతరులపై ఆధారపడి జీవిస్తున్నారు ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆ బ్రహ్మ నుండి తొలగి వారిపై వారికి నమ్మకం కలిగి ఉండాలని అలా కలిగి ఉన్నప్పుడు ఎంత కష్టమైనా పనైనా ఎవరిపై ఆధారపడకుండా సమాజంలో గొప్పగా జీవిస్తారని తెలియజేశారు పవన్ సాయి చారిటబుల్ ట్రస్ట్ హుమేర మాట్లాడుతూ ఇప్పటివరకు మా ఫౌండేషన్ నుండి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాము కానీ పట్నాయక్ వికలాక్తంతో ఉన్న తనలాంటి వికలాంగులను పై సకలాంగులను సహకార అందించాలంటే చిన్నతనం నుంచి మార్పు తీసుకురావాలని తన నమ్మిన ఉద్దేశాన్ని ఆచరణలో పెడుతున్నందుకు వికలాంగులకు ధన్యవాదాలు తెలియజేస్తూ మా తరపునుంచి వికలాంగుల విద్యార్థులకు మెడికల్ పరంగా ఒక స్పాన్సర్షిప్ గా తీసుకొని వారికి ఏ అవసరమైన మా ఫౌండేషన్ ద్వారా వారికి సహకరిస్తామని వేదికమేగా తెలియజేయడమైనది. బైరవ పౌండేషన్ బషీర్ మాట్లాడుతూ పట్నాయక్ చేస్తున్న సేవలను కొనియాడుతూ మా ఫౌండేషన్ తరపున వికలాంగులకు మరికొంత సర్వీస్ అందించడానికి ముందుకు వస్తామని తెలియజేశారు అనంతరం పట్నాయక్ని మరియు ఆశ్రమ వికలాంగుల ఉపాధ్యాయులను నన్నయ యూనివర్సిటీ ఎక్స్ వైస్ ఛాన్సర్ ముత్యాలయుడు బైరు ఫౌండేషన్ విడి పవన్ పవన్ సాయి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కలిపి సత్కరించడమైనది ఈ కార్యక్రమంలో బషీర్ రాము హుమేర మరియు ఆశ్రమ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నది

## ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు నమోదు, డెత్ తొలిగింగు కార్యక్రమం



**అచ్యుతాపురం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:**ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నిన్న ఈరోజు పోలింగ్ బూత్ స్థాయిలో కొత్త ఓటర్ నమోదు, డెత్ తొలగింపు డబల్ ఎంట్రీ ఉన్న ఓట్లు తొలగింపు మొదలైన విషయాలు పై నేడు మడుతూరు పోలింగ్ బూత్ కేంద్రంలో జనసేన మహిళా నాయకురాలు మోటూరు శ్రీ వేణి గారు పోలింగ్ బూత్ ని సందర్శించి రెండు పోలింగ్ కేంద్రాల బూత్ లెవెల్ అధికారులతో మాట్లాడటం జరిగింది తగు సూచనలు చేయడం జరిగింది ఏ విధమైన తేడాలు జరిగినా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదేవిధంగా జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరఫున పరిశీలకులుగా పైల రామనాయుడు గారు పాల్గొన్నారు

## ఘనంగా అగ్గి మర్రిచెట్టు గౌరీ పరమేశ్వరుల కోటి కుంకుమార్చన కార్యక్రమం

**అనకాపల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి గవరపాలెం అగ్గి మర్రిచెట్టు ప్రాంతంలోని శ్రీ గౌరీ పరమేశ్వరుల కోటి కుంకుమార్చన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు హాజరై శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకొని పూజలు జరిపారు. ముందుగా ఉత్సవ విగ్రహాలకు అభిషేకం చేసి జగన్నాథస్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లి విగ్రహాల్ని నెలకొల్పి కుంకుమార్చన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కొణతాల అప్పలనాయుడు (కారుబాబు), దాడి ఈశ్వరరావు, విల్లూరి ప్రసాద్, మళ్ల రామచంద్రరావు, కోటిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలోఊంజల సేవ



**అనకాపల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:**అనకాపల్లి శ్రీ దేమునిగుమ్మంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఊంజల సేవ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు సకల రాజ్యలక్ష్మి గోవిందరావు చే ప్రసదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె. విష్ణుమూర్తి,ధర్మకర్తలు సుంకర వెంకటేశ్వరరావు , సూరిశెట్టి చిన్న సన్యాసిరావు, రాజాన లక్ష్మి, శ్రీధరాల కోమలి, ఉమ్మడి పైడిరాజు, బెల్లాన అనురాధ, కార్యనిర్వహణాధికారిణి రాజా సులోచన, అర్చకులు పులకండం గిరిబాబు, పులకండం విజయబాబు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రసాద వితరణ కు శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కీర్తి ఆదినారాయణ సహకారం అందించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని సభ్యులచే అన్నమాచార్య కీర్తనలు జానపద కూచిపూడి నృత్య కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రతినెల ఒకటవ శనివారం ఊంజల్ సేవ, ప్రతి శనివారం ప్రసాద వితరణ క్రమం తప్పకుండా నిర్వహిస్తామని దేవాలయ చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు కార్యనిర్వహణాధికారిణి టి. రాజ సులోచన తెలియజేశారు.

# ఓటు నమోదుకు దరఖాస్తులు అందజేత

## రెండు రోజులు నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం



**గరుగుబిల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ ఓలు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంను రెండు రోజులు పాటు నిర్వహించారు. ఈమేర కు ఓటరు నమోదు మరియు సవరణ కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్ర మం, చేపట్టారు. ఒకేసారి పెద్దఎత్తున ఓటరు నమోదుకు సంబంధించి బిఎల్ ఓలు దరఖాస్తులు స్వీక రించ వద్దని అధికారులు సూచించారు. ఇదిలా వుండగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలు వద్ద పలువురు నాయ కులు ఓటరుల నమో దు,డెత్ లు, డబుల్ ఎంట్రీలను పరిశీలించారు. రావివలస గ్రామములో తెలుగు యువత నాయకులు గొర్లి కిషో ర్ కుమార్ బిఎల్ఓలు రంభ శశికుమార్, రెడ్డి వినాయ కుడులకు ఓటు నమోదుకు సం బంధించి దరఖాస్తులను అంద జేశారు.

# గంజాయితో ఇద్దరి అరెస్టు

# 37 కిలోల గంజాయి స్వాధీనం



**విజయనగరం క్రైమ్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** అడిషనల్ ఎస్.పి. ఎస్.వెంక టరావు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, విజయనగం ఆదేశముల మేరకు, బి.మధు కుమార్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, ఎస్.ఈ స్టేషన్, విజయనగరం -1 సిబ్బందితో కలిసి విజయనగరం రైల్వే స్టేషన్ రోడ్ లో పెట్రోలింగ్ చేయు చుండగా ఇద్దరి వ్యక్తు లు వద్ద నాలుగు బాగ్స్ లో 37కిలోల బరువు గల 21 గంజాయి పాకెట్స్ తో పట్టుబడినారు. నిందితుల వద్ద నుండి వారి మొబైల్ కూడా సీజ్ చేసి, గంజాయి ముద్దాయి లు వెస్ట్ బెంగాల్ చెందిన మాజీబర్ రెహమాన్ హ్యాబిబుర్ సర్దార్ లుగా గుర్తించారు. ఈ గంజాయి మార్కెట్ విలువ ప్రకారం సుమారు 2,00,000/- రూపాయలు ఉంటుంది. ముద్దాయి లు గంజాయి ను ఒడిస్సా నుంచి తమిళనాడు కు తీసుకుని వెళుతుండగా విజయనగరం రైల్వే స్టేషన్ రోడ్ లో పట్టుబడినట్లుగా విచారణలో అంగీకరించారని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి విచారణ చేపట్టి ఈ గంజాయి స్వంత దారులను అరెస్ట్ చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐ.జాన్ ప్రసాద్, హెచ్.సి. ధనరాజు,ఈ.సి. వెంకటరమణ, గంగాధర్ మరియు రెడ్డి లు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు దిశయాప్‌జి

## దిశ ఎస్సై సంతోషి కుమారి వెల్లడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దిశ చట్టమును తీసుకురావడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా దిశ సెక్షన్ సబ్ ఇన్స్పెక్టర్ డి సంతోషికుమారి అన్నారు.మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ఆదివారం దిశ చట్టంపై విద్యా ర్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోషికుమారి మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యే కం గా దిశచట్టమును తీసుకు రావడం జరిగిందన్నారు. స్మార్ట్ ఫోన్లో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుంటే ఆపద సమయంలో చిన్న బటన్ నొక్కిన అనంతరం ఐదు నిమిషాల్లో పోలీసులు సంఘటన ప్రదేశముకు చేరుకు నేలా ఈయాప్ ను తయా రు చేయడం జరిగిందన్నారు. ఈమేరకు దిశ యాప్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి చర్యలు



**విజయనగరం టౌన్, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.విజయనగరం నియోజక వర్గ ఇన్చార్జి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సుంకరి సతీష్ కుమార్ ఆధ్వర్యం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్ర మం లో రాబోతున్న రోజులో కాంగ్రెస్ పార్టీ ని ఎలా ముందు తీసుకెళ్లాలి దానికి సంబంధించినటువంటి నియోజకవర్గం అన్ని కమిటీలను పూర్తి చేయాలని తీర్మా నించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోల శ్రీనివా సరావు పాల్గొన్నారు,మైనార్టీ సెల్ నాయకులు షరీఫ్ ,ఖలీల్, కరీం, నూర్జాన్ బేగం ,మబ్బులు, మహిళా నాయకురాలు రమాదేవి,మోహన్, చంద్రశేఖర్, అప్పారావు, శ్రీ నివాస్, రాజు మొదలగు వారు పాల్గొన్నారు అనంతరం తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు మధ్య భారీఎత్తున బాంబులు పేల్చారు సీట్స్ పంచి సంబరాలు చేశారు.

# ఆదివారపు ఆరాధనలో ఎమ్మెల్యే



**అరకులోయ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** సర్వమతాల సమ్మేళనాన్ని ప్రోత్సహిం చే అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ ఆదివారపు ఆరాధన కార్యక్రమానికి హాజరయ్యారు. అరకులోయ మండలం, పద్మాపురం మేజర్ పంచా యతీ, ఎండపల్లివలసలో గల రోమన్ క్యాథలిక్ క్రీస్తు రాజు దేవాలయంలో ఆదివా రం నిర్వహించిన ఆరాధన కార్యక్రమానికి శాసనసభ్యుడు భక్తిశ్రద్ధలతో హాజరై నియోజకవర్గ ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థించాలని సంఘ కాపరి రెవరెండ్ షా జేసుదాసు మైచర్లను కోరారు. దీంతో శాసనసభ్యుని అభ్యర్థన మేరకు సంఘ కాపరి, సంఘస్తులందరూ నియోజకవర్గ ప్రజల కోసం ప్రత్యేకంగా ప్రార్థిం చి దీవించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సమాజానికి దిక్సూచి అన్నారు. ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల జాలి, దయ, ప్రేమ కలిగి ఉండలన్నదే క్రీస్తు బోధనల సారాంశం అని ఆయన తెలిపారు. ఆశీర్వాదం పొందిన అనంతరం సంఘ కాపరి, సంఘస్తులు కలిసి శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణను దుస్సాలువలతో సన్మానించారు.

# చర్చిలో క్రిస్టమస్ స్టార్ ప్రతిష్ట



**అరకులోయ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** అరకులోయ లూథరన్ మిషన్ దేవాలయంలో లూథరన్ మిషన్ డైరెక్టర్ బి.ఈ. సంజీవ్ కుమార్ క్రిస్టమస్ స్టార్ ను ఆదివారం ప్రతిష్టించారు. ఏసుక్రీస్తు లోక రక్షకుడు జననాన్ని సాదరంగా స్వాగతిస్తూ క్రిస్టమస్ ట్రీ ని రంగురంగుల విద్యుత్ కాంతులతో అలంకరించిన అనంతరం డైరెక్టర్ క్రిస్మస్ తార ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు లూథరన్ మిషన్ దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో లూథరన్ క్రైస్తవులు అడ్వాంట్ ఆదివారం ఆరాధన కార్యక్రమాన్ని జరిపించారు.

# చింతలపాలెం హై స్కూల్లో స్పెషల్ క్యాంపనింగ్

## వాటర్ పరిషత్ లో పాల్గొన్న మండల టిడిపి నాయకులు



**కశింకోట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** చింతలపాలెం జిల్లా పరిషత్ హైస్కూ ల్లో స్పెషల్ క్యాంపెనింగ్ ఓటరు పరిశీలన కార్యక్రమం భాగంగా 31,32 బూత్ లో అన్ని ఓట్లు టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత ఉపాధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనాల తాతయ్య నాయుడు, కోన ర మణ గ్రామాపార్టీ అధ్యక్షులు, కర్రి దుర్గునాయుడు, జెర్రిపోతుల నూకునాయుడు వీరునాయుడు, తెరపల్లి శ్రీను, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**గొలుగొండ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** విద్యార్థులు పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవచ్చునని గొలుగొండ గ్రంధాలయాధికారి ఎన్.రాజు బాబు సూచించారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థుల కోసం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులతో పుస్తకాలను చదివించారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు రోజు దినపత్రికలను చదవాలన్నారు. దీనివల్ల లోకజ్ఞానం పెరుగుతుందన్నారు.

# ఓటరు ప్రత్యేక శిబిరాల పరిశీలన

**మాకవరపాలెం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఓటర్ల సవరణకు నిర్వహించిన ప్రత్యేక శిబిరాలను జిల్లా ప్రత్యేక అధికారి కిరణ్ కుమారి తనిఖీ చేశారు. మాకవ రపాలెం మండలంలో ఆదివారం కూడా ప్రత్యేక శిబిరాలు జరిగాయి. ఈనేపథ్యం లో జంగాలపల్లి, పి.పి.అగ్రహారంలో ఆమె పర్యటించారు. పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పక్కాగా ఓటర్ల జాబితా రూపొందించాలని సూచించారు. 18 ఏళ్ళు నిండిన వారంతా ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమం లో తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది వీఆర్వోలు

# హెడ్ క్వార్టర్స్ లో ఉండాలి

## తహసీల్దార్ మహేశ్వరరావు



**రావికమతం, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ నం తుఫానుగా మారి నందు న సచివాలయ సిబ్బంది వీఆర్వోలు హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశాలు జారీ చేశామని తాసిల్దార్ మహేశ్వర రావు తెలిపారు ఆదివారం సాయం త్రం అయన విలేకరులతో మాట్లాడు తూ బంగాళాఖాతంలో ఏర్పడిన వా యుగుండం తుఫాన్ గా మారినందున తీవ్రమైన ఈదురుగాలులు భారీ వర్షాలు కు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ సిబ్బంది ఎప్పటికప్పుడు వారి పరిధిలోని తుఫాన్ ప్రభావం పై తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కం ట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని తెలియజేశామన్నారు మండల ప్రజలు కూ డా తుఫానుకు సంభవించిన ప్రమాదాలును కంట్రోల్ తెలియజేయాలని కోరారు

# కంది వలస ప్రజలను

# విషపూరిత వాటర్ నుంచి కాపాడాలి



**పూసపాటి రేగ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** కందివలస గెడ్డని అనుకోని వున్నా కెమికల్ కంపెనీలు గ్రీన్ టెక్, శేషాసాయి, మరియు ఆంధ్రఆర్గానిక్, గెడ్డలోకి ఎఫెలెంట్రీట్మెంట్ చెయ్యకుండా విశాపూరితమైన కెమికల్ వాటర్ పైడిభీమవరం డ్రైనేజీ కాలువ ద్వారా బ్రిడ్జిఏరియా లొ గెడ్డలోకి విడుదల చేస్తున్నారు, సదరు పరిశ్రమ యాజమాన్యం వారికీ గ్రామస్తులు పశువులు మారియి చేపలు చనిపోతు న్నాయని, అలాగే పశువులు గర్భసాయం పోయి నష్ట పోతున్నారు.పశువులు డాక్ట ర్ కి చూపిస్తే వాటర్ ప్రాబ్లెమ్ అనీ చెప్పు చున్నారు.అందరూ ఎన్నిసార్లు మోరపె ట్టుకున్న వరుమాత్రం ఎదవిధిగా గెడ్డల్లోకి కెమికల్ వాటర్ విడుదలా చేస్తున్నారు. ఇప్పటికే గెడ్డని అక్రమంగా రోడ్డువేసి కొన్ని కెమికల్ కంపెనీలా పైపులైన్ కప్పివే సి ఆ పైప్ లైన్స్ కుడా డెమేజ్ అయి గ్రౌండ్ వాటర్ 12 కిలోమీటర్లు మేర కలిసి తం అయి ప్రజలు అనారోగ్యంనికి గురియ్యి కిల్ల నొప్పులు, కిడ్నీ మరియు చర్మవ్యా ధులు వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కంపెనీ మరియు ప్రభు త్వం ఎవరు మా గ్రామాలిని పట్టించు కోవడం లేదు. ఇంత కాలుష్యం భరిస్తూ న్నా. అల్లాడిపాలెం గ్రామలికి ఉపాధి అవకాశం కూడా చాలా మందికి లేదు. అరబిందో మరియు శ్రేయాస్ పారిశ్రామాలు హైకోర్టు నోటీస్ వున్నా అక్రమ నిర్మా ణరోడ్డు వాడుకొని కోర్ట్ ఆర్డర్ దిక్కరిస్తూ వారిపనులు వారు ఎదవిధగా చేస్తున్నా రు. ఈ విషయం తెలుకొని జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గం శ్రీమతి లోకం మాధవి మేడంగారు స్పందించి అల్లాడు పాలెం గ్రామానికి విచ్చేసి సమస్య పరిస్కా రం అయ్యే వరకు పోరాడతాం అనీ గ్రామ ప్రజలకు చెప్పారు.. అలాగే గ్రామా నికి విచ్చేసిన మేడం గారికి గ్రామంలో జనవసలా మధ్యలో పెట్టిన కొరకు మహిళలు అందరూ మోరపెట్టుకోవడం జరిగింది. ఈ విధంగా పెట్టడం వలన మాకు చాలా సమస్యలు కలుగుతున్నాయి అనీ గ్రామ ప్రజలు తెలియజేసారు. దీనిపై శ్రీమతి లోకం మాధవి గారు స్పందించి కలెక్టర్ గారికి తెలిపి షాపు తొలగించేవరకు గ్రామస్తులకి అండగా ఉంటామని తెలియజేసారు.

# ఆంధ్ర బాక్సింగ్ పోటీలు



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి నిర్వహిస్తున్న స్టేట్ సీఎం కప్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు పురుషులు, మహిళలు,సబ్ జూనియర్స్, జూనియర్, యూత్ అండ్ ఎలైట్, క్రీడాకారులను జిల్లాల వారీగా ఎన్నుకోవడం కార్యక్రమం విశాఖ హెచ్ బి కాలనీ సెట్టిబలిజి స్ట్రీట్, వద్ద జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్, మరియు ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాయల వెంకట రెడ్డి పాల్గొనడం జరిగినది, కాయల వెంకట రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ తరపున సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గత రెండు సంవత్సరాలుగా అత్యంత వైభవంగా విశాఖ వైఎం సి వద్ద నిర్వహించడం జరిగింది, మొదటి సంవత్సరం రాష్ట్ర క్రీడాకారులతో నిర్వ హించడం జరిగింది, రెండవ సంవత్సరం భారతదేశం లో 18 రాష్ట్రాలతో క్రీడాకా రులకు ప్రోత్సహించడం జరిగినది, ఈ సంవత్సరం కూడా ఉమ్మడి 13 జిల్లాలో పురుషులు మహిళలు పోటీలు నిర్వహించడం జరుగుతుంది, ఈ రోజు 13 జిల్లాల నుంచి కూడా క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుంది, ఈ నెల 19,20, 21, జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహిం చడం జరిగింది, ఈ సందర్భంగా బాక్సింగ్ క్రీడాకారులను అందరూ ప్రోత్సహిం చవలసిందిగా కోరుకుంటూ కాయల వెంకట రెడ్డి మాట్లాడటం జరిగినది.

# బయ్యవరం, అచ్చర్ల గ్రామాలలో ఓటర్ వెరిఫికేషన్ లో పాల్గొన్న టిడిపి నాయకులు



**కశింకోట, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యవరం, అచ్చర్ల గ్రామాల్లో టిడిపి నాయకులు ఓటర్ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. బయ్య వరం జడ్.పి. హెచ్ హైస్కూల్ లో జరుగుతున్న ఓటర్ పరిశీలన లో పాల్గొని కొత్త ఓట్ల నమోదును మార్పు చేర్పులను డెత్ లను బి ఎల్ ఓ లతో కలిసి యూనిట్ ఇంచార్జ్ జిల్లా మైనార్టీల అధ్యక్షులు ఎస్ కే బాబర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సిహె చ్ ప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు సిరం వెంకటలక్ష్మి, 66, 67, 68 ఇం చార్జులు పరిశీలించారు. అదేవిధంగా అచ్చర్ల గ్రామంలో బూత్ నెంబర్ 13 14 లో జరిగిన ఓటర్ వెరిఫికేషన్ లో టిడిపి పార్టీ అధ్యక్షులు ఎన్ రమణారావు యూ నిట్ ఇన్చార్జి నిమ్మదల గోవిందా, నిమ్మదాల నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఎన్ సూరి అప్పలరాజు తరిప నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ పొన్నాడ రాజు యూత్ ఇంచార్జ్ ఎన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ఓటర్ల లిస్ట్ పరిశీలనలో ఉన్నారు.

# 9 ఏళ్లయిన తండ్రిని మరువని కుమారుడు మధు నాయుడు



**భీమునిపట్నం, డిసెంబర్ 03, మేజర్ న్యూస్ :** గత 9 ఏళ్లయినా తండ్రిని మరువని కుమారుడు గుండాస్ మధునాయుడు. స్వర్గీయ గుండాస్ వెంకట రమణ 9వ వర్ధంతి సందర్భంగా భీమిలిలో ఒక కేజీ చికెన్ రు. 100/- లు సేల్స్ చేశారు. వినియోగదారులు కొనుగోలుకు బారులు తీశారు. ఈ కార్యక్రమం ముందుగా మధు నాయుడు తన తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్స్ చురకల రమణ, మైల్లపల్లి లక్ష్మణ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు కేంద్రాన్ని తనిఖీ చేసిన జెసి జాహ్నవి



**రావికమతం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో తోటకూర పాలెం హైస్కూల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ల నమోదు కేంద్రాన్ని అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి నియమించిన సిబ్బంది హాజరైనది లేనిది తనిఖీ చేశారు అలాగే అన్ని రకాల దరఖాస్తు ఫారంలు అందుబాటులో ఉన్నది లేనిది విచారించారు అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని దీనికోసం ప్రభుత్వ సిబ్బం ది కృషి చేయాలని కోరారు అలాగే తప్పులు లేని ఓటర్ల జాబితాకు చర్యలు తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ మహేశ్వర రావు పాల్గొన్నారు

# ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్ల ద్వారా రూ.వెయ్యి కోట్లు సమీకరణ

## - సంవత్సరానికి 10.50 శాతం వరకు రిటర్న్ ఆఫర్లు

**విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఇండియాలో అతిపెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రోఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ వ్యాపార వృద్ధి, మూలధన వృద్ధి కోసం తన తొలి పబ్లిక్ ఇష్యూ సెక్యూర్డ్ బాండ్ల ద్వారా రూ. వెయ్యి కోట్ల వరకు సమీకరించనుంది. బాండ్‌లు 10.50 శాతం వరకు, అధిక స్థాయి భద్రతను అందిస్తాయి. ఇష్యూ డిసెంబర్ 4, 2023న ప్రారంభం కానుంది. డిసెంబర్ 15, 2023న ముగియనుంది. ఐఐఎఫ్ఎల్ సమస్తా అనేది ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌లో ఒక భాగం. ఇది రూ. 73,066 కోట్ల నిర్వహణలో ఉన్న రుణ ఆస్తులతో ఇండియాలో అతిపెద్ద రిటైల్-కేంద్రీకృత ఎన్బీఎఫ్సీ లలో ఒకటి. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ రూ. 800 కోట్ల వరకు (మొ-త్తం రూ.వెయ్యి కోట్లతో) ఓవర్-సబ్‌స్క్రిప్షన్‌ను నిలుపుకోవడానికి గ్రీన్-షూ ఆప్షన్‌తో కలిపి రూ. 200 కోట్లకు బాండ్లను జారీ చేస్తుంది. ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్‌లు 60 నెలల కాలవ్యవధికి సంవత్సరానికి 10.50 శాతం అత్యధిక కూపన్ రేటును అందిస్తాయి. ఎన్సిడి(ఎన్సీడీ) 24 నెలలు, 36 నెలలు, 60 నెలల కాల వ్యవధిలో అందుబాటులో ఉంటుంది. వడ్డీ చెల్లింపు ఫ్రీక్వెన్సీ ప్రతి సిరీస్‌కి నెలవారీ, వార్షిక ప్రాతిపదికన అందుబాటులో ఉంటుంది. క్రెడిట్ రేటింగ్ సిఆర్ఐఎస్ఐఎల్(క్రిసిల్) ఏఏ(ఏఏ)-/పాజిటివ్ బై సిఆర్ఐఎస్ఐఎల్(క్రిసిల్) రేటింగ్స్ లిమిటెడ్, ఆక్యుట్, ఏఏ, అక్యూట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్ లిమిటెడ్ ద్వారా స్థిరంగా ఉంటుంది. ఇది ఆర్థిక బాధ్యతలను సకాలంలో నిర్వహించడానికి, చాలా తక్కువ క్రెడిట్ రిస్క్‌ను కలిగి ఉండటానికి సాధనాలు అధిక స్థాయి భద్రతను కలిగి ఉన్నాయని సూచిస్తుంది. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఈ నెల ప్రారంభంలో క్రిసిల్ ద్వారా 'స్టేబుల్' నుండి 'పాజిటివ్'కి రేటింగ్ అవుట్‌లుక్‌ను అప్‌గ్రేడ్ చేసింది. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ ఎండీ, సీఈవో వెంకటేష్ ఎన్ మాట్లాడుతూ ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ సుమారు 1,500 శాఖల ద్వారా ఇండియా అంతటా బలమైన భౌతిక ఉనికిని కలిగి ఉందన్నారు. ఇది బాగా వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియో ద్వారా అండర్‌సర్వ్, అన్‌సర్వ్ జనాభా క్రెడిట్ అవసరాలను అందిస్తుందని తెలిపారు. ప్రధానంగా వెనుకబడిన నేపథ్యం నుంచి వచ్చిన మహిళా వ్యవస్థాపకులు, సేకరించిన నిధులు అటువంటి కస్టమర్ల నుంచి క్రెడిట్ డిమాండ్‌ను తీర్చడానికి, వ్యాపార వృద్ధిని పెంచడానికి ఉపయోగించబడతాయని పేర్కొన్నారు. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్, వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు, కూరగాయలు, పూల వ్యాపారులు, వస్త్ర వ్యాపారులు, టైలర్లు, హస్తకళాకారులు, కుటుంబ సభ్యులతో సహా సమాజంలోని బ్యాంకు లేని వర్గాల నుంచి సభ్యులుగా నమోదు చేయబడిన, జాయింట్ లయబిలిటీ గ్రూప్‌గా నిర్వహించబడిన మహిళలకు వినూత్నమైన, సరసమైన ఆర్థిక ఉత్పత్తులను అందిస్తుందన్నారు. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ సెప్టెంబర్ 2023 చివరి నాటికి నిర్వహణలో రూ. 12,196 కోట్ల రుణ ఆస్తులను కలిగి ఉందన్నారు. ఎఫ్వై24 మొదటి ఆరు నెలల్లో రూ. 233 కోట్ల లాభాన్ని నివేదించిందన్నారు. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ 1,485 శాఖల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉందన్నారు. దేశం మొత్తం పొడవు, వెడల్పులో విస్తరించి ఉందన్నారు. 14,286 మంది ఉద్యోగులతో బలమైన శ్రామిక శక్తిని కలిగి ఉందని తెలిపారు. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ కార్యకలాపాల సంవత్సరాలలో తక్కువ స్థాయి ఎన్పిఏ(ఎన్‌పీఏ)లను స్థిరంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఆస్తుల మంచి నాణ్యతపై దృష్టి సారిస్తుందన్నారు. ఇది సెప్టెంబర్ 30, 2023 నాటికి లోన్ బుక్‌లో స్థూల ఎన్పిఏ 2.11 శాతం, నికర ఎన్పిఏ 0.57 శాతం అన్నారు. ఇష్యూకి లీడ్ మేనేజర్లు జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మరియు ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడిదారులకు లిక్విడిటీని అందించడానికి ఎన్సిడిలు బిఎస్ఈ(బిఎస్ఈ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ)లో జాబితా చేయబడతాయి. ఐఐఎఫ్ఎల్ బాండ్‌లు రూ. 1,000 ముఖ విలువతో జారీ చేయబడతాయి. అన్ని వర్గాలలో కనీస దరఖాస్తు పరిమాణం రూ. 10,000. పబ్లిక్ ఇష్యూ సోమవారం, డిసెంబర్ 04, 2023న ప్రారంభమవుతుంది. ముందస్తు మూసివేత ఎంపికతో శుక్రవారం, డిసెంబర్ 15, 2023న ముగుస్తుంది. ముందుగా వచ్చిన వారికి మొదటి సేవ ఆధారంగా కేటాయింపు చేయబడుతుంది.

# అరకులోయలో కాంగ్రెస్ సంబరాలు

**అరకులోయ, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసి మహిళా విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ పాచిపెంట.శాంత కుమారి ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి ఆనందంతో చిందులు వేశారు. డప్పు, డోలు వాయించి గిరిజన సాంప్రదాయ దింసా నృత్యంతో సంబరాలు చేసుకుంటూ, కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు ఆదిలాబాద్ నుంచి అరకులోయకు చేరుకున్న అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆదివాసి సీనియర్ మహిళా నాయకురాలు పాచిపెంట.శాంతకుమారికు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధువులు ఘనంగా స్వాగతం పలికారు. అరకులోయ పట్టణంలో ఆమెను కాంగ్రెస్ శ్రేణులు ఊరేగించారు. స్థానిక అంజలి రెసిడెన్సీ వద్ద ప్రారంభమైన ఊరేగింపు కార్యక్రమం మండల రెవెన్యూ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం మీదుగా ఐటీసీ పెట్రోల్ బంక్ వరకు కొనసాగింది.. కేంద్ర కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల ఆదేశాల మేరకు ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల పరిశీలకు రాలిగా నియమితులైన ఆమె తెలంగాణలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు,



కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ కాంగ్రెస్ గెలుపు కోసం తన వంతు కృషిచేసిన ఆదివాసి బిడ్డకు స్థానికులు సాదరంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమేశ్వర రావు, చిరంజీవి, గోపీనాథ్, పరశురాం, కాంతి రాజు, కొండబాబు, జగన్నాథం, బోయి. మోహన్ రావు, పోతురాజు, పద్మ, రాధాలక్ష్మి, అర్జీ కుమారి, మితుల, భూలక్ష్మి, గంగాధర్, బంగార్రాజు, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాజువాకలో బీజేపీ విజయోత్సవ ర్యాలీ



గాజువాక,డిసెంబర్ 3, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు లో భాగంగా మూడు రాష్ట్రాల లో విజయం సాధించిన సందర్భంగా గాజువాక బీజేపీ కన్వినర్ కర్లం రెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో పాతగాజువాక జంక్షన్ లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ అభివృద్ధి లో భాగంగా మూడు రాష్ట్రాల లో విజయం సాధించాము అని అభివృద్ధి కి పెద్ద పీట వేసిన ప్రజలకు ధన్యవాదాలు అన్నారు. అలాగే తెలంగాణ లో ఆరు శాతం గా ఉన్న ఓటు బ్యాంకు ను 19 శాతానికి మల్లించుకున్నాము అన్నారు.నాలుగు సీట్ల నుండి ఎనిమి సీట్లు గెలిచామని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయం సాధించింది అని ఇందుకు నిదర్శనం దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధే కారణం అన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రాలో కూడ బీజేపీ కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కోకన్వీనర్ సొంబాబు, జిల్లా కార్యదర్శి బొడా యల్లాజి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు రోహిణి, సీనియర్ నాయకులు బాట శ్రీను, మండల అధ్యక్షులు గుటూరు శంకరావు, కిలాని ముసలయ్య, కానూరు అప్పలరాజు,నాగేశ్వరావు,పేర్ల అప్పారావు, కోసూరు తాతరావు, భువనేశ్వరి, వరలక్ష్మి,రంజిత్,కృష్ణం రాజు, మొటూరు బాబురావు, చీర సంజీవ్ రావు,శ్రీశైలం ఉమా మహేశ్వర రావు, గోందేశీ వేణు, రాజశేఖర్, నాయుడు, తదితరులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంగవైకల్యం కలిగిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భీమా

**ఏజిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ప్రకటన**

**ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు**

**ఏఆటపాటలతో అలరించిన చిన్నారులు, కనువిందు చేసిన నృత్య ప్రదర్శనలు**



విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్న్యూస్: అంగవైకల్యం కలిగిన ప్రతి ఒక్కరికీ జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి, ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇప్పటికే అనేక రూపాల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అర్హత భరోసా లభిస్తుందని గుర్తు చేశారు. దానిలో భాగంగా జిల్లాలోని అంగవైకల్యం కలిగిన వారందరికీ ఆరోగ్య భీమా కల్పిస్తామని ప్రకటించారు. డిసెంబర్ 03, విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ వారిని ఉద్దేశించి మాట్లాడారు. వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు.జిల్లాలో సుమారు లక్ష మంది అంగవైకల్యం కలిగిన వారు ఉన్నారని వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆరోగ్య భీమా కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. ఒక వేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వర్తించని వారికి జిల్లాలో స్థాపించిన సంజీవని నిధి ద్వారా సహాయం అందిస్తామని ప్రకటించారు. తల్లి, తండ్రీ లేని వారికి మిషన్ వాత్సల్య ద్వారా నెలకు రూ.4,000 పింఛను వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిరామయ పథకం ద్వారా వైద్య పరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే ఫలు దఫాలు బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేశామని, మరి కొద్ది రోజుల్లో ఇంకో 37 పోస్టులను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల సహకారంతో స్కూటీలు, వివిధ పరికరాలు అందజేశామని గుర్తు చేశారు. హలికాప్ సంస్థ సహకారంతో పలు నియోజకవర్గాల్లో మెడికల్ క్యాంపులు పెట్టామని, భవిష్యత్తులో మిగిలిన చోట్ల పెడతామని తెలిపారు. సచివాలయాల ద్వారా అందుతున్న పలు సేవల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.

**పది రోజుల్లో ఓటు హక్కు**

18 ఏళ్లు నిండిన విభిన్న ప్రతిభా వంతులు ఆయా సచివాలయాలు, బి.ఎల్.ఓ.ల పరిధిలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కేవలం పది రోజుల్లో ఓటు హక్కు కల్పిస్తామని పేర్కొన్నారు.

**అందరితో పాటే హక్కులు**

వికలాంగులకు కూడా సకలాంగులతో పాటే అన్ని రకాల హక్కులు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్ పేర్కొన్నారు. హక్కులు ఎలాంటి భంగం కలిగిన న్యాయ సేవా సదన్ లో సంప్రదించాలని అని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పట్టుదల, ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కలెక్టర్, సీనియర్ సివిల్ జడ్జి చేతుల మీదుగా బహుమతులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. అలాగే నిరామయ పథకంలో భాగంగా పలువురికి ఆరోగ్య కార్డులు అందించారు. కార్యక్రమంలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. వికలాంగులు తయారు చేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని ఈ మేరకు ప్రతిపాదనలు పంపించాలని విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏడీని కలెక్టర్ ఆదేశించారు.

**అబ్బుర పరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు**

కార్యక్రమాల్లో భాగంగా వివిధ సంస్థలు, పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. దేశ భక్తిని, జాతీయత భావాన్ని చాటుతూ వారు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అద్భుతం అలరించాయి. మూగ, చెవిటి చిన్నారులు, అంగవైకల్యం కలిగిన పిల్లలు వివిధ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ విన్యాసాలు చేశారు. వారి ప్రతిభను మెచ్చుకుంటూ కార్యక్రమానికి విచ్చేసిన వారంతా కరతాళ ధ్వనులతో ప్రోత్సాహం అందించారు.కార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ జె. మాధవి, డీఈవో ఎల్. చంద్రకళ, సర్వ శిక్ష ఏపీడీ బి. శ్రీనివాసరావు, పావని ఇన్స్టిట్యూట్, ప్రజ్వల్ వాని వెల్ఫేర్ ఇన్స్టిట్యూట్, నేత్ర విద్యాలయ, అరుణోదయ స్పెషల్ స్కూల్, సన్ ఫ్లవర్ స్పెషల్ స్కూల్, ప్రభుత్వ అంధుల బాలికల ఆశ్రమ పాఠశాల, లెబెనియన్ సెల్ఫీ పాఠశాల, శ్రేయ ఫౌండేషన్, ప్రియదర్శిని ఫౌండేషన్, విశాఖ మోడల్ స్కూల్ ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**- భోజన ప్యాకెట్లు వితరణ**



ఆరిలోవ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :దివ్యాంగులు ఆత్మ న్యూనతా భావాన్ని పక్కన పెట్టి ఆత్మస్తైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని విశాఖ సమాచారమ్ దినపత్రిక ఎడిటర్ సూరంపూడి వీరభద్ర రావు అన్నారు. ఆదివారం దివ్యాంగుల సేవ సంఘం ఆధ్వర్యంలో జీవీఎంసీ 12వ వార్డులో గల తోట గురువు ఎర్నిమాంబ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో అయన పాల్గొని వారిలో ఉత్తేజం నింపారు. డాక్టర్. కేజీబీఎస్ మూర్తి మాట్లాడుతూ దివ్యాంగులమనే భావన ప్రక్కనపెట్టి ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారని,వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన గంటి రవికుమార్ భోజన సదుపాయం కల్పించారు. అల్విన్కెన్ అసోసియేషన్ గోపి దివ్యాంగులకు కళ్లద్దాలు పంపిణీ చేసారు.డాక్టర్. బీవీకే రాజు,గోపాల కృష్ణ,దివ్యాంగుల సేవ సంఘం అధ్యక్షుడు ఒమ్మి రామరాజు, మోహన్, నాగేంద్ర, గురుమూర్తి, గంగరాజు, సుధాకర్,తులసి రామ్, అనంత్, రఘునాధ్ పండా తదితరులు పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగులు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.

## కొత్త పెన్షన్‌ను అందజేసిన కార్పొరేటర్ కెల్లా సునీత



ఆరిలోవ, డిసెంబర్ 3, మేజర్న్యూస్ : జీవీఎంసీ 13వ వార్డు , సచివాలయం-9,శివాజీ నగర్-2 లో నివాసముంటున్న సిరిపురపు అనుపమ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఈమెకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొత్త పెన్షన్ మంజూరు చేసింది.ఈ కొత్త పెన్షన్ 10 వేల ను ఆదివారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, కన్వీనర్లు పిల్లి వీర్రాజు, పోలారావు,బేత దుర్గారావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి

**- విశాఖ జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి లెంక శ్రీరామ్**



ఆరిలోవ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల లో నాలుగు రాష్ట్రాల ఫలితాలను ప్రకటించడం జరిగింది. మూడు రాష్ట్రాల్లో బిజెపి ప్రభంజనం స్పష్టంగా కనబడింది తెలంగాణలో కూడా నాలుగు అసెంబ్లీ స్థానాల నుంచి 8 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకోవడం జరిగింది అదేవిధంగా ఓట్ల శాతం 7 నుంచి 14 శాతం వరకు పెంచుకోవడం, ఎన్నికల ఫలితాలను రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్స్ గా భావించవచ్చు కిసాన్ సన్మానిది అలాగే రైతు పంటకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ఫసక్ బీమా యోజన పథకాన్ని అలాగే రైతుల కోసం కిషన్ క్రెడిట్ కార్డ్స్ మహిళల కోసం 33 శాతం రిజర్వేషన్ బిల్లును అన్ని వర్గాలకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశభద్రతకు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని ప్రజలు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తన వంతు బాధ్యతగా తన మద్దతును భారతీయ జనతా పార్టీకి తెలుపుతారని భారతీయ జనతా పార్టీ,విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి లెంక శ్రీరామ్ కోరారు.

## ఒంటికాలుపరుగు" పుస్తకావిష్కరణ



విశాఖపట్నం,డిసెంబర్ 3, మేజర్ న్యూస్ : విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాంగణం అవనరణలో ఆదివారం సాయంత్రం జరిగిన సాహిత్య సభలో బండి సత్యనారాయణ రచించిన ఒంటికాలుపరుగు కవిత్వ సంపుటిని ఆకాశవాణి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సి సుబ్బారావు ,స్పెక్ట్ ఛైర్మన్గుడూరు సీతామహాలక్ష్మీ, గరిమెళ్ళ నాగేశ్వరరావు, అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రచయిత బండి సత్యనారాయణ గొప్ప సామాజిక స్పృహతో మనవనియా కొనాల్ని స్పరిస్తూ స్రీవాదాన్ని సమర్థిస్తూ కవితలు రాశారని పేర్కొన్నారు. పుస్తక పఠనాన్ని అందురు ప్రోత్సహించాలని అన్నారు. కొత్తగా కవితలు రాసే రచయితలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డి వి సూర్యారావు, మేనేజర్ పి ఎ రాజు, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి ప్రార్థనల ఫలితంగా చంద్రబాబుకు పునర్వైభవం : ఆడారి కిషోర్ కుమార్



విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్న్యూస్: అభిమానులు, నాయకులు కార్యకర్తలు అందరి ప్రార్థనల ఫలితంగా టీడీపీ అధినేత చంద్రబాబు కు పునర్వైభవం లభించిందని టీడీపీ యువ నేత ఆడారి కిషోర్ కుమార్ తెలియ చేశారుఅత్యంత క్లిష్ట పరిస్థితుల నుంచి ఉపశమనం లభించడంతో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు దంపతులు ఆదివారం సింహాచల క్షేత్ర పర్యటనకు వచ్చినటుఆడారి కిషోర్ కుమార్ తెలిపారు.వారికి ఆలయ అనువంశక చైర్మన్ పి అశోక్ గజపతి రాజు సాదర స్వాగతం పలికి ఆహ్వానించారన్నారు. ఆలయ ఈఓ, వైదిక సిబ్బంది మర్యాదలతో కప్ప స్తంభం ఆలింగనం, శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి దర్శనం చేయించారనీ తెలిపారు. వేద పండితులు చంద్రబాబు, అశోక్ గజపతి రాజు దంపతులకు ఆశీర్వచనం చేసినట్టు తెలియ చేశారు.. అనంతరం చైర్మన్ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ పర్యటన ఆద్యంతం చంద్రబాబు వెంటే తను ఉన్నట్టు టీడీపీ యువ నేత ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. అనంతరం వీడ్కోలు సందర్భంగా తను గత నాలుగు నెలలుగా చేసిన ఉద్యమాల సావనీర్ ను చంద్రబాబు కు అందించినట్టు ఆడారి కిషోర్ కుమార్ వివరించారు.

# పదేళ్లుగా స్పందించని రెవెన్యూ, మైన్స్ అధికారులు

**స్పందన అర్జీ పై మైన్స్ లో స్పందన కరువు.**

**నెల రోజులైన స్పందన కోసం ఎదురుచూపులు.**

**అనుమతులు లేని క్వారీల్లో అంజనీ అక్రమ మైనింగ్.**

**అంజనీ స్టోన్ క్రషర్ లో అక్రమ మైనింగ్ ద్వారా నిల్వ ఉన్న లక్ష టన్నుల మెటల్**



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 3, మేజర్ న్యూస్: వ్యాపారం చేసుకోవాలంటే సొంత భూమి ఉండాలి. కాని అనకాపల్లిలో వ్యాపారం చేయాలనుకుంటే ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ ప్రభుత్వ భూములను సమకూర్చేది రెవెన్యూ అధికారులు కావడం విశేషం. ఒక ఘరానా వ్యక్తి పదేళ్లుగా ప్రభుత్వ భూమి లో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తుండడం ఇందుకు నిదర్శనం. దీనిపై ఫిర్యాదులు చేసినా ఎటువంటి ప్రయోజనం ఉండదు. రాష్ట్ర ముఖ్య మంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం పై అనకాపల్లి మైన్స్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత నెల 6 వ తేదీన మామిడిపాలెం గ్రామానికి చెందిన పలువురు గ్రామ పరిధిలోని అంజనీ స్టోన్ క్రషర్ వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అంజనీ పేరు మీద ఒక్క క్వారీ లేకపోయినా లక్ష టన్నుల మెటల్ ను అక్రమ మైనింగ్ చేసి క్రషర్ లో నిల్వ ఉంచారని, గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 126 లో గల ప్రభుత్వ భూమిలో సుమారు ఏకరాన్నర వరకు ఆక్రమించి ప్రహరీ నిర్మించారని స్పందన కార్యక్రమం లో ఫిర్యాదు చేశారు. నాటి నుంచి నేటి వరకు స్పందన పై పూర్తి స్థాయి విచారణ చేయవలసిన అనకాపల్లి మైన్స్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫిర్యాదు చేసిన వారిపై సదరు యాజమాన్యంతో బెదిరింపులకు పాల్పడడం చేస్తున్నారని అర్జీదారులు వాపోతున్నారు. మామిడిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 120, 121 లలో గల 8.40 ఎకరాలలో అంజనీ స్టోన్ క్రషర్ ఉంది. దీనిని ఆనుకొని సర్వే నంబర్ 126 లో గల సుమారు 1.5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ చుట్టి ఇప్పటికీ పదేళ్లు గడచినా రెవెన్యూ అధికారులకు మాత్రం ఆక్రమణలు కానరాలేదు. అలాగే మార్టూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ ఒకటిలో ఉన్న అంజనీ స్టోన్ క్రషర్ తాలూకా రెండు( ఆరు హెక్టారులు, 2.20 హెక్టారులు) క్వారీలకు గత విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ప్రతాప రెడ్డి కేసులు నమోదు చేసి సుమారు 17 కోట్ల రూపాయల అపరాధ రుసుం వేసారు. నేటికీ ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడంతో ఆ రెండు క్వారీలు సీజ్ చెయ్యబడ్డాయి. అయినప్పటికీ అదే ప్రోపరైటర్ కు అదే సర్వే నంబర్ లో మరో రెండు( మూడేసి హెక్టారులు చొప్పున) క్వారీలకు రెన్యూవల్స్ కోసం ఈ మధ్య సర్వే కూడా చేపట్టారంటే చూడండి మరి. అలాగే మామిడిపాలెం సర్వే నంబర్ 109 పరిధిలోని హెక్టారున్నర, బవులవాడ సర్వే నంబర్ 75 లో ఐదు హెక్టార్ల క్వారీల్లో అనుమతులు, ఈసీలు, లేనప్పటికీ ఇష్టానుసారం తవ్వకాలు చెయ్యడంతో రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి కోట్ల రూపాయలలో నష్టం కలిగింది. కొలతలు వేసి అక్రమ మైనింగ్ ఎంత చేశారనేది గుర్తించాలి. గతంలో చిన్న క్రషర్ ఏర్పాటు సమయంలో అనుమతులు తీసుకొని 2017 - 2018 సంవత్సరాలలో అవే అనుమతులతో పెద్ద క్రషర్ గా ఎక్స్టెన్షన్ చేసినా ఇటు పంచాయతీ కానీ, అటు మైనింగ్ అధికారులు గాని పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. క్రషర్ ఏర్పాటు చేసే ప్రాంతానికి 300 మీటర్ల పరిధిలో ఎటువంటి చెరువులు ఉన్న క్రషర్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వరాదు మరీ ప్రస్తుతం ఉన్న అంజనీ స్టోన్ క్రషర్ కు 150 నుంచి 200 మీటర్ల దూరంలో ఒక చెరువు ఉంది. అలాగే పాడి పంటలు, మామిడి తోటలు, పంట పొలాలు కూడా ఉన్నాయి. క్రషర్ వలన వచ్చే బుగ్గి, బూడిదలు కారణంగా గ్రామంలో గల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాయు కాలుష్యము, నీటి కాలుష్యము కారణంగా సుమారు 59 మంది గ్రామస్తులు ఇప్పటికే కిడ్నీ వ్యాధి బారినపడి మరణించగా గ్రామంలో ఇంకా వంద మందికిపైగా కిడ్నీ వ్యాధి బాధితుల ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సదరు అర్జీను మరోసారి పరిశీలన చేయాలని అర్జీదారులు కోరుతున్నారు

## పవన్‌సాయి ట్రస్టు ఆధ్వర్యంలో వికలాంగులకు వైద్య సేవలు



విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్న్యూస్ :పవన్ సాయి ఆసుపత్రి, పవన్ సాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం అచ్చుతాపురంలో గల ఇచ్చా ఫౌండేషన్ ఆశ్రమం లో ప్రపంచ వికాలంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పవన్ సాయి చారిటబుల్ ట్రస్టు అధినేత పి.రామారావు సూచనల మేరకు ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమే కాకుండా, రోగులకు స్థానిక ప్రజలకు ఇచ్చా ఫౌండేషన్ లో ఉండే వృద్ధులకు దివ్యంగుల కు మందుల కిట్లతో పాటు నిత్యావసర సరుకులను కూడా పంపిణీ చేశామని ఆసుపత్రి కార్పోరేట్ రీలేషన్స్ హెడ్ హుమేరా షేక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే రోగులకు తమ పవన్ సాయి ఆసుపత్రిలో ఉచిత వైద్యసేవలందిస్తామన్నారు. తాజాగా అచ్చుతాపురంలో ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. దివ్యంగుల ను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఇచ్చా ఫౌండేషున, దివ్యంగుల సంఘంతో కలసి ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన డబ్బిరు కుమార స్వామి



విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్న్యూస్ :తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి ని కలిసి ఆదివారం జాతీయ బీసీ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బరు రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్చం ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎం. అనంతరం బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక వర్గాలు వైకాపాకు సహకరించాలి

**నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**



విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్న్యూస్ : రాష్ట్రంలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు వైకాపా ను బలపరచాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆదివారం నగర పరిధి మధురవాడలోని జాతరలో కళింగ వైశ్యల వనసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కళింగ వైశ్యులకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తూ వారి సామాజిక, ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆకట్టుకునేలా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైపు ఉన్నారని తెలిపారు. అలాగే సామాజిక వర్గాలు ఆయా వర్గాల ఉన్నతకి, పిల్లలు భవిష్యత్తు కొరకు మంచి విద్యను అందించడంతోపాటు వారి ఉన్నతకి పాటుపడాలని మేయర్ తెలిపారు.అనంతరం కళింగ వైశ్య సంక్షేమ సంఘం సభ్యులు నగర మేయర్ విశాఖ నగర అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందిస్తూ సన్మానించారు.

## ముత్యమాంబ కాంప్లెక్స్ నూతన భవనాన్ని ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్న్యూస్: శ్రీ గ్రామాభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో 5వ జోన్ గవర కంచరపాలెం మెట్టు కూడలి లోని బజారు స్థలంలో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యమాంబ కాంప్లెక్స్ ను ఆదివారం ప్రారంభించామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, సేవలు అందించడంలో శ్రీ గ్రామాభ్యుదయ సంఘం చేస్తున్న కార్యక్రమాలు అభినందించదగినవని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. సంఘం అధ్యక్షులు బీసెట్టి వెంకటరావు జ్యోతి కుమారి ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు ప్రజలకు అందించడం జరుగుతుందని, ఈ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, అలాగే భవిష్యత్తులో కూడా సంఘ సభ్యులు ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడంలో ముందుండాలని విజ్ఞప్తి చేశారు.

## విశాఖలో చంద్రబాబుకు ఘన స్వాగతం

విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్న్యూస్ :టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు విశాఖ ఎయిర్పోర్టులో ఘన స్వాగతం లభించింది. ఆయన ఇటీవల కాలంలో వరుసగా పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్నారు. స్కిల్ కేసులో అరెస్టయిన చంద్రబాబుకు హైకోర్టు అనారోగ్య కారణాల రీత్యా మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. దాంతో ఆయన జైలు నుంచి విడుదలై కంటికి శస్త్రచికిత్స చేయించుకుని కొన్నాళ్ల పాటు విశ్రాంతి తీసుకున్నారు. ఈ లోపు ఆయనకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో తొలుత తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు, ఆ తర్వాత విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. తాజాగా ఆదివారం విశాఖలోని సింహాచలం చేరుకుని నారా భువనేశ్వరితో కలిసి సింహాచలం క్షేత్రానికి వచ్చారు. ఇక్కడి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. అప్పన్న ఆలయంలో చంద్రబాబు దంపతులకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారులు కూడా చంద్రబాబుకు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ పురోహితులు చంద్రబాబు దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చంద్రబాబు వస్తున్నాడని తెలియడంతో టీడీపీ శ్రేణులు ఆలయం వద్దకు భారీగా తరలి వచ్చాయి. ఏపీ టీడీపీ అధ్యక్షుడు కె. అచ్చెన్నాయుడు, టీడీపీ నేతలు గణబాబు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యన్నారాయణమూర్తి, పల్లా శ్రీనివాస్, పీలా గోవింద సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తాపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం

**రేపటికి తీవ్ర తుఫాన్‌గా మారే అవకాశం**

**కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం**

**విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా. బి.ఆర్ అంబేద్కర్ వెల్లడి**

విశాఖపట్నం, డిసెంబర్ 3, మేజర్న్యూస్ : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను వాయువ్య దిశగా కదులుతూ ఆదివారం రాత్రి 8 గంటల నాటికి చెన్నైకి 210 కి.మీ, నెల్లూరుకు 330 కి.మీ, బాపట్లకు 440 కి.మీ, మచిలీపట్నానికి 450 కి.మీ. దూరంలో ఉందని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా. బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు.ఇది వాయువ్య దిశగా పయనిస్తూ మరింత బలపడి సోమవారం ఉదయానికి దక్షిణ కోస్తా మరియు ఉత్తర తమిళనాడు తీరాలకు ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంకు చేరుకుంటుందని ఆ తర్వాత దక్షిణకోస్తా తీరానికి సమాంతరంగా పయనిస్తూ ఎల్లుండి మధ్యాహ్నం నెల్లూరు - మచిలీపట్నం మధ్య తీవ్రతుఫానుగా తీరం దాటే అవకాశం ఉన్నట్లు వివరించారు. తీరం దాటిన తరువాత క్రమంగా బలహీనపడుతుందని తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రేపు,ఎల్లుండి కూడ కోస్తాంధ్రలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు, అక్కడక్కడ అతితీవ్రభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడతాయన్నారు. బుధవారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడ భారీ వర్షాలు నమోదైయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. సోమవారం తీరం వెంబడి గంటకు 80 -100 కీమీ, సాయంత్రం నుంచి గంటకు 90-110 కీమీ వేగంతో గాలులు వీస్తాయన్నారు, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదన్నారు. రెవెన్యూ (విపత్తుల నిర్వహణ) స్పెషల్ సీఎస్ జి.సాయిప్రసాద్ మరియు విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్ ఎప్పటికప్పుడు విపత్తుల సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నుండి వాతావరణ పరిస్థితులను పర్యవేక్షిస్తూ టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేస్తున్నారు. విపత్కర పరిస్థితులు వస్తే ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే తుఫాను ప్రభావం చూపే లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు, సహాయక శిబిరాలకు తరలించడానికి జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. సహాయక చర్యలకోసం 4 ఎన్డీఆర్ఎఫ్ , 6 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ప్రభావిత జిల్లాలకు ఇప్పటికే చేరయన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు తుఫాన్ హెచ్చరిక మేసేజ్లు పంపిస్తున్నామని చెప్పారు. ప్రజలు అత్యవసర సహాయం, సమాచారం కోసం విపత్తుల సంస్థలో 24 గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1070, 112, 18004250101 సంప్రదించాలన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.